ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 49
సంచిక : 179
పేజీలు : 3

ఆదివారం, మార్చి 22, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## భద్రాచలం అభివృద్ధికి కట్టుబడి ఉంది

### -మంత్రి కొండా సురేఖ

**టీ మీడియా, మార్చి 21, హైదరాబాద్ బ్యూరో:** సచివాలయంలోని తన ఛాంబర్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జాటోత్ రామ్ చంద్ర నాయక్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. "భద్రాచలం పునర్నిర్మాణం మరియు పునరుజ్జీవనం" ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రణాళికల పై చర్చించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం దేశవ్యాప్తంగా భక్తుల విశ్వాసానికి నిలయమని, ఆలయం, పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.యాత్రికుల సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పార్కింగ్ సదుపాయాలు, రహదారుల విస్తరణ, పరిశుభ్రత పరిరక్షణ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు.మాడ వీధుల అభివృద్ధి, కల్యాణ మండప నిర్మాణం, రామవనం అభివృద్ధి, డిజిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్లు, తాగునీటి సరఫరా, శుభ్రమైన మరుగుదొడ్ల ఏర్పాటు వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. కల్యాణ మండపాన్ని ఆకర్షణీయంగా అలంకరించడంతో పాటు లైటింగ్, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను సమృద్ధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వృద్ధులు, దివ్యాంగుల కోసం బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక చర్యలు, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఇతర అధికారులు, ప్రాజెక్ట్ రూపకర్తలు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## యుద్ధోన్మాదం నశించాలి

### -నున్నా నాగేశ్వరరావు

**టీ మీడియా ,మార్చి 21, కొణిజర్ల :**రంజాన్ పండుగ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు ఫేక్ రంజాన్ ఇంటి వద్ద కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసే కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూప్రపంచవ్యాప్తంగా ఈద్ ముబారక్ పండగ ఉత్సవాలు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకుంటున్నారు. ఇదే సందర్భంలో ప్రపంచంలోని ముస్లిం దేశాలలో యుద్ధోన్మాదంతో పెద్ద ఎత్తున ప్రజలు చనిపోతావున్నారు. ఈ యుద్ధం అమెరికా యొక్క ఆకాంక్ష మేరకు జరుగుతా ఉంది. ప్రపంచంలో ఉన్నటువంటి ఆయిల్ నిక్షేపాలు ముస్లిం దేశాలలోనే ఎక్కువగా ఉండటం మూలంగా ఆ దేశాలలో ఉన్నటువంటి ప్రభుత్వాలని తను వశపరచుకొని అక్కడున్నటువంటి ప్రభుత్వాలను కూలదోసి తన మాట వినేటటువంటి కీలు బొమ్మ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకొని ఆయిల్ నిక్షేపాల మీద పెత్తనం చేసే దురుద్దేశంతోకుట్రపూరితంగా ఒక యుద్ధ వాతావరణాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకొస్తా ఉంది. ఈ యుద్ధాలను ఆపకపోతే ప్రపంచ పర్యావరణానికి ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లుతుందని చెప్పేసి అన్నారు. లౌకిక, ప్రజాస్వామ్యవాదులు భారత ప్రభుత్వ తీరు ఇకనైనా మారాలని యుద్ధం పై తన వైఖరి ఏమిటో ప్రపంచానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజశేఖర్, తాళ్లపల్లి కృష్ణ, వీరబాబు చెరుకుమల్లి కుటుంబరావు, గడల భాస్కర్, విష్ణుమూర్తి, బోయినపల్లి శ్రీనివాసరావు, చల్లా నారాయణ, జోనబోయిన నరసింహారావు, లింగాల చిన్నదానయ్య, పేరసాని సుధ, పద్మనీ తిలకం మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులకు గాయాలు



**టీ మీడియా ,మార్చి 21,గరిడేపల్లి:** మండలం కీతవారిగూడెం గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన భానోత్ నాగేశ్వరరావు, తన కుమారుడు జ్ఞానేశ్వర్ తో మోటార్ సైకిల్ పై రేగుల గడ్డ తండ నుంచి వస్తూ కీతవారిగూడెం యూటర్న్ వద్ద హుజూర్నగర్ నుంచి మిర్యాలగూడ వైపుకు వెళుతున్న కారు ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై ఉన్న తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన

మిగతా 2లో

# రంజాన్ సంబరం





## తుంబూరు దయాకర్ రెడ్డి ఆత్మీయ ఆలింగనం

**టీ మీడియా ,మార్చి 21, ఖమ్మం :** భారతీయ జీవన ప్రవంతిలో అంతర్భాగమైన గంగా-జమునా తెహజీబ్‌కు నిలువుటద్దంగా, మత సామరస్యానికి మకుటాయమానంగా రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం జిల్లా కేంద్రంతో పాటు ఏదులాపురం ప్రాంతంలో మిన్నంటాయి. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**సంక్షేమ పథకాలపై భరోసా**

ఏదులాపురం మున్సిపాలిటీ మద్దులపల్లిలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఇందిరమ్మ ప్రభుత్వం మైనారిటీల పక్షపాతి. విద్యా, ఉపాధి రంగాల్లో ముస్లిం సోదరులకు అండగా ఉంటూ, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మంత్రి పొంగులేటి లక్ష్యం" అని భరోసా ఇచ్చారు.

**ఆత్మీయ ఆతిథ్యం**

పండుగ వేళ ఆత్మీయతను చాటుతూ మద్దులపల్లిలోని ఎస్.కె. జానీ నివాసానికి, ఖమ్మం నగరంలోని సీనియర్ నాయకులు ఎస్.కె. ఇమామ్ భాయ్ గృహానికి వెళ్లిన దయాకర్ రెడ్డి, వారి ఆతిథ్యాన్ని స్వీకరించి ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ వేడుకల్లో ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్ గొడ్డుగొర్ల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వాగ్దానాలు ప్రజల దగాకే

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**టీ మీడియా ,మార్చి 21,అశ్వారావుపేట:**ఓట్ల కోసం ఉచిత వాగ్దానాలతో ప్రజలను వంచిస్తూ, అధికారంలోకి వచ్చాక రైతాంగం, కూలీల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, ప్రజా నేత గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండపంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా మొదటి మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి. ముందుగా సంఘం జిల్లా అధ్యక్షులు నాయని రాజు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సభకు దాసరి సాయి, అమర్లపూడి రాము, ముద్దా బిక్షం అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా, జిల్లా కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నరసయ్య తన శైలిలో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రోజుకు వెయ్యి రూపాయలు కూలి ఇచ్చినా కనీస అవసరాలు తీరని పరిస్థితి ఉందని, కానీ కూలీలకు అంత వేతనం ఇచ్చే నాథుడే లేడని, మన కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**బడ్జెట్ అంకెల గారడీ**

బడ్జెట్ ప్రసంగాలు వినడానికి విందు భోజనంలా ఉన్నా, ఆచరణలో పేదవాడి కడుపు కొట్టేలా ఉన్నాయని విమర్శించారు. ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను విస్మరించి, మళ్లీ కొత్త పేర్లతో పథకాలు తెచ్చి జనాలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా రైతులు పోరాడి రద్దు చేయించిన నల్ల చట్టాలను, మోడీ ప్రభుత్వం మళ్లీ పేర్లు మార్చి దొడ్డిదారిన అమలు చేస్తోందని ఆరోపించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవిక గా పేరు మార్చడం పేదల హక్కులను కాలరాయడమేనని ధ్వజమెత్తారు.

**మావోయిస్టుల లొంగుబాటుపై వ్యాఖ్యలు**

ప్రస్తుత రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తూ నిన్నటి వరకు తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని నమ్మిన మావోయిస్టులు నేడు

మిగతా 3లో



## ఘనంగా రంజాన్ వేడుకలు

**టీ మీడియా, మార్చి 21, మంగపేట :** రంజాన్ వేడుకలను ముస్లీం సోదరులు శనివారం ములుగు జిల్లా మంగపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల ప్రారంభం నుండి నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీం సోదరులు శుక్రవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో శనివారం రంజాన్ పర్వదిన వేడుకలను జరుపుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కమలాపురం, మంగపేట, రాజుపేట, దోమెడ, పూరేడుపల్లి తదితర గ్రామాలలో ఉన్న మసీదులలో ఆయా ప్రాంతాల ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ముస్లిం సోదరులు ఉదయాన్నే లేచి పవిత్ర స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి తమ తమ సమీపంలోని ఈద్గా కు చేరుకుని ముస్లిం మత గురువుతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చెడు ఆలోచనలు, అధర్మం, అసత్యం లాంటివి నియంత్రించుకునే విధంగా ఉపవాసదీక్షలు చేసి అల్లాను కొలువడమే రంజాన్ మాసం ప్రాముఖ్యత అని ముస్లిం పెద్దలు తెలిపారు. ప్రజలు అంతా సుభిక్షంగా, కలిసిమెలిసి, సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో జీవించాలని ప్రార్ధనలు చేసినట్లు ముస్లీం పెద్దలు తెలిపారు. హిందూ ముస్లిం భాయి భాయి అంటూ హిందూ సోదరులు సైతం ముస్లిం సోదరులు కలిసి ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## వెంకన్నకు పూర్వ కలెక్టర్ నుంచి సహాయం

**టీ మీడియా, మార్చి 21, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా, పాల్వంచ మండలం పరిధిలోని శ్రీనివాస గుట్ట వద్ద వృక్షారోపణకు విశేషంగా కృషి చేస్తున్న పిట్టల వెంకన్న కి, పూర్వ జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్, ఐఏఎస్ గారు బదిలీపై వెళ్లే సందర్భంలో తమ సొంత నిధుల నుంచి రూ.10,000/- ఆర్థిక సహాయం అందించగా, ఆ మొత్తాన్ని శుక్రవారం పిట్టల వెంకన్న కి అందజేశారు.పాండురంగపురం గ్రామానికి చెందిన పిట్టల వెంకన్న గారు పాల్వంచలోని శ్రీనివాస గుట్టపై భక్తులకు సేవగా అనేక వృక్షాలను నాటి సంరక్షిస్తున్నారు. గుట్టకు వచ్చే భక్తులకు మొక్కలు అందించేందుకు నర్సరీ ఏర్పాటు చేయాలని ఆయన సంకల్పించారు. ఈ నర్సరీ ఏర్పాటుకు అవసరమైన మొక్కల కొనుగోలు, పెంపకం, తోటపని పరికరాలు మరియు కొమ్మల ద్వారా పెంచే మొక్కలు కోసం ప్రోత్సాహకంగా ఈ సహాయం అందించబడింది.ఈ సందర్భంగా,భక్త సమాజ మండలి అధ్యక్షులు ఊకె భద్రయ్య గారు, ఆరుట్ల లక్ష్మణాచారి సేవా ట్రస్టు సెక్రటరీ మరియు భక్త సమాజ మండలి సహాయ కోశాధికారి ధనకోటి వెంకటేష్ ఆ మొత్తాన్ని పిట్టల వెంకన్న గారికి అందజేశారు.ఈ సహాయంతో శ్రీనివాస గుట్ట వద్ద నర్సరీ ఏర్పాటు చేసి భక్తులకు మొక్కలు అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.

## పంట నష్టం పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

**టీ మీడియా, మార్చి 21, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలోనిన్న కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన కారణంగా జరిగిన పంట నష్టాన్ని శనివారం వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాల్వంచ మండలం పాయకారి యానం బైలు , రాజాపురం గ్రామాల్లో మక్కజొన్న పంటను సందర్శించి నష్టం స్థాయిని అంచనా వేశారు.ప్రాథమికంగా 7 గ్రామాల్లో 190 మంది రైతులకు చెందిన సుమారు 265 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు.




## టి మీడియా (తెలుగు డిజిటల్) ఆన్‌లైన్ సేవలు

**మీరున్న చోటు నుండి ఒక్క కాల్‌తో**
**ఈ క్రింది సేవలు సులువుగా పొందండి**

1) టైటిల్ రిజిస్టష న్ (ఆర్ఎన్ఐ ) కలిగిన ప్రింట్ పత్రిక వివరాలు,ప్రింటింగ్ అనుమతులు.
2) వెబ్సైట్ డోమెయిన్ ఐడి నుంబర్ /ప్రారంభం /రెన్యూవల్ వివరాలు
3) జీ ఎస్టీ నెంబర్ ద్వారా.లైసెన్స్ దారుడు వివరాలు, వ్యాపార వివరాలు.ఇతరాలు
4) తెలంగాణ,/ఆంధ్ర ప్రదేశ్ లో ఇంటి నెంబర్ ద్వారా :సమందిత ఆస్థిస్వభావం/ యాజమాని /పన్ను / ప్రాతం వివరాలు.
5) గ్రామం /బ్లాక్ ఓటర్ల వివరాలు.
6) ఇతిక్స్ కోడ్ 2021 ప్రకారం డిజిటల్ మీడియా ఏర్పాటు సహకారం కోసం
7) న్యూస్ /పేపర్ వెబ్సైట్స్ డిజయినింగ్ /అప్లోడింగ్ కోసం
8) వెబ్ సైట్ డోమెయిన్ / వెబ్ ఓనర్ షిప్ సర్టిఫికెట్ ప్రసాసింగ్ కోసం.
9) న్యూస్ ఏజెన్సీ సేవలు కోసం సంప్రదించండి

**టి మీడియా :8919710365**

**నోట్ :ఎటువంటి ఉచిత సేవలు లేవు. సేవను బట్టి రుసుము చెల్లించాలి.**


## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులకు గాయాలు

నాగేశ్వరరావు, జ్ఞానేశ్వరను108 లో హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గాయపడిన ఇద్దరిని హైదరాబాద్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన కారును వదిలేసి పరారైన వ్యక్తిని కోదాడకు చెందిన నాగులు మీరా గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మట్ట దయానంద్

**టీ మీడియా ,మార్చి 21,సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఈద్గాలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరులకు అన్ని విధాల తోడుగా అండగా ఉంటుంది.వారి అభివృద్ధికి సహకరిస్తుందని రంజాన్ పండుగ సందర్భంగా తెలియజేశారు... తెలంగాణ రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులు గల ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు. రాజకీయ చరిత్రలో మొట్టమొదటిసారి సత్తుపల్లి పట్టణంలో ముస్లిం మహిళకు మున్సిపల్ కమిషనర్ రిహానా బేగం కమల్ పాషాని మించడం జరిగిందని ముస్లిం సోదరులకు తెలియజేశారు. సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో



మునిసిపాలిటీ అభివృద్ధి చెందుతుందని హామీ ఇచ్చారు.

సత్తుపల్లి పట్టణంలో అతి త్వరలో షాదీఖానా, ఈద్గా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమలపాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, ముస్లిం కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలి, హకీమ్, షరీఫ్ మరియు సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదు చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### -మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**టీ మీడియా ,మార్చి 21, పాల్వంచ:** కుల మతాలకతీతంగా, మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు అత్యంత వేడుకగా జరుపుకునే పండుగ రంజాన్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, ఐజమీా మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శనివారం పాల్వంచ పట్టణ పరిధి ఇందిరా కాలనీలోని ఈద్గా వద్ద ప్రార్ధనలు జరిపిన ముస్లిం సోదరులను ఆయన కలుసుకుని ఈద్ ముబారక్ తెలిపారు. ముస్లింలను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నీ కులాల, మతాల అభిమతం ఒక్కటేననీ, తోటివారికి సహకారం అందిచడమే అన్నారు.

## పెట్రోల్ ధరలను తగ్గించాలని సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన

**టీ మీడియా ,మార్చి 21, దమ్మపేట:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచి ఇప్పుడు మరలా ప్రీమియం పెట్రోల్ ధరలను పెంచి దేశ ప్రజలపై మోయలేని ఆర్థిక భారాలు మోపుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. శనివారం పెంచిన పెట్రోల్ ధరలు తగ్గించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ... ఇరాన్ పైఅమెరికా ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధంలో దేశంలోని కార్పొరేట్ శక్తులు మాత్రమే లాభాలు దండుకుంటున్నారు.ఇప్పటికే వంట గ్యాస్ కమర్షియల్ గ్యాస్ ధరలను పెంచడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ క్రమంలో పెట్రోల్ ధరలు పెంచడం అంటే నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ వంటగ్యాస్ ధరల పెంపు తర్వాత పెట్రోల్ వంతు వచ్చిందని తర్వాత డీజిల్ రేట్లు కూడా పెంచుతారని మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను దేశ ప్రజలందరూ తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోడూరి కృష్ణ, రామకృష్ణ, కోటేశ్వరరావు, కొర్రాజులు, విజయలక్ష్మి, యశోద, ధర్మ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.





## తృటిలో తప్పిన ప్రాణాపాయం

**టి మీడియా ,మార్చి 21 , దమ్మపేట:** శనివారం మధ్యాహ్నం మండలపల్లి లోని సొసైటీ కార్యాలయం ఎదురుగా ఒక కారు యూటర్న్ తీసుకుని వెళుతున్న వ్యక్తిని తప్పించబోయి చెట్టును ఢీకొనడంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెలితే భద్రాచలానికి చెందిన ఫ్యామిలీ అన్నవరం వెళుతుండగా మండలపల్లి నుండి మోటార్ సైకిల్ పై వస్తూ యూ టర్న్ తీసుకుని మళ్ళీ మండలపల్లి వైపు వెలుచుండగా అటుగా వస్తున్న కారు మోటార్ సైకిల్ ను తప్పించబోయి చెట్టును ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. కారులో ఉన్న నలుగురు సురక్షితం కాగా, మోటార్ సైకిల్ పై వస్తున్న వ్యక్తి కి చిన్న చిన్న గాయాలు కావడంతో సత్తుపల్లి తరలించారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

**టీ మీడియా, మార్చి 21, ముదిగొండ**: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకటాపురం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ ఖాసీం సాహెబ్ గ్రామ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, నియమం, ఆత్మపరిశీలనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, సహకారంతో కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామ ప్రజలందరూ ఆనందంగా, శాంతి సౌభాగ్యాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఖాసీం సాహెబ్ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులకు సేమియా ఏర్పాటు చేసి ఆతిథ్యం అందించారు. అలాగే తమ కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## సోదరభావాన్ని చాటేదే రంజాన్

**-శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**టీ మీడియా ,మార్చి 21, పాల్వంచ:** విశ్వమానవ సోదరభావాన్ని చాటేదే రంజాన్ ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రంజాన్ పండుగ సంధర్భంగా శనివారం స్థానిక ఇందిరా కాలనీ వద్ద ఉన్న ఈద్గాల్లో ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కూనంనేని మాట్లాడుతూ దాతృత్వం, క్రమశిక్షణ, ధార్మికచింతనల కలయిక 'పవిత్ర రంజాన్'నీ, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలి తీర్చేందుకు కేటాయించడం మహెన్నతమైనదన్నారు. మతసామరస్యాన్ని చాటేందుకు పండుగలు దోహదపడతాయినీ, మతాలకతీతంగా కలిసి మెలిసి ప్రజలంతా ఉంటూ దేశ మౌలిక సూత్రాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ాఖ సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నాయకులు శనగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్, ఎస అస్లాం తదితరులు పాల్గొన్నారు.

**ఆతిథ్యం స్వీకరించిన ఎమ్మెల్యే**

ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న అనంతరం పట్టణ పరిధిలోని పలువురు ముస్లిములు వారి ఇంటికి కూనంనేని నీ ఆహ్వానించగా, కూనంనేని వారి ఆతిథ్యం స్వీకరించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో సరదాగా గడిపి, చిన్నపిల్లలతో ముచ్చటించారు.

# పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని న్యూ డెమోక్రసీ రాస్తారోకో




**టీ మీడియా ,మార్చి 21, కూసుమంచి:** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లీటర్ పెట్రోల్ పై 2:35 డీసెల్ 15 రూపాయలు పెంచటం వల్ల నిత్యావసర వస్తువుల రెట్లు, రవాణా చార్జీలు రైతుల భూముల దున్నే యంత్రాల రెట్లు అమాంతం పెరిగి పేద మధ్యతరగతి ప్రజలు రైతులు కార్మికులు సామాన్యులపై కోట్ల రూపాయల భారం పడి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మారి భారతదేశ సార్వభౌమ ధికారాన్ని ట్రంపు కాల దగ్గర తాకట్టు పెట్టాడని. ట్రంపు ఆదేశాల అనుసారంగానే పనిచేస్తున్నాడు. మన దేశానికి కావలసిన పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ఎక్కడ కొనమంటే అక్కడ కొంటున్నాడని విమర్శించారు. మన దేశానికి ఇరాన్ మిత్ర దేశం అయినప్పటికీ ఆ దేశం మీద అమెరికా ఇజ్రాయిల్ ఆ ప్రజాస్వామికంగా దాడి చేసి ఆ దేశ సుప్రీమ్ అయ తుల్లా కమ్మేని నీ హత్య చేసిన ఖండించలేని స్థితిలో మోడీ ఉన్నాడని అన్నారు. ఆసియా దేశాలపైన పెత్తనం కోసం ఆదేశాలలో ఉన్న ఆయిల్ వనరులు దోచుకోవటం కోసం అమెరికా చేస్తున్న యుద్ధం వలన ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఇరాన్ హార్మోజ్ జలసందిని మూసి వేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొన్నదని అన్నారు.అయినా మన దేశానికి రష్యా తక్కువ ధరకు ఆయిల్ ను సప్లై చేస్తామని చెప్పినప్పటికీ. ట్రంపు ఈ నెల రోజులు రష్యా వద్ద ఆయిల్ కొనుగోలు చేయవచ్చు అని పర్మిషన్ ఇచ్చిన కూడా మోడీ పెట్రోలు డీజిలు రేట్లు పెంచి ప్రజలపై భారం వేయటం అత్యంత దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజలు వంట గ్యాస్ దొరకక ఒక్క సిలిండర్ 2000 నుండి 3000 పెట్టి బ్లాక్లో కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఇది చాలద నెట్టు మరల పెట్రోల్. డీజిల్. రేట్లు పెంచడం సిగ్గు సేటు అన్నారు. ఇప్పటికైనా పెంచిన రేట్లను వెంటనే తగ్గించి ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన అందించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మాతంగి రామస్వామి. చెరుకుపల్లి వీరయ్య.బుర్ర సైదులు. బత్తుల ఉప్పలయ్య. మల్సూరు. కోటయ్య. వీరభద్ర0. రాజేష్. ప్రకాష్. మల్లేష్.తదితరులు పాల్గొన్నారు.



## అడవి దినోత్సవం సందర్భంగా అవగాహన

**టీ మీడియా ,మార్చి 21,ఖమ్మం:**జిల్లా కొనిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ పరిధిలోని ఎల్లన్న నగర్ గ్రామంలో ప్రపంచ అడవి దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సుజన్ కుమార్ ఆధ్వర్యంలో, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు విజయ, అయోధ్యన్న, సురేష్, అనుష కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అడవుల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ అవసరం, చెట్ల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. అడవులు వర్షపాతం పెంపుకు, భూగర్భ జలాల సంరక్షణకు, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో ముఖ్యమని అధికారులు తెలియజేశారు. అలాగే, అడవులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అక్రమంగా చెట్లు నరికి వేయకుండా, అడవి సంపదను సంరక్షించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, రైతులు పాల్గొని అడవుల సంరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



## మజ్జిగ, మంచినీరు, పుచ్చకాయలు పంపిణీ

**టీ మీడియా ,మార్చి 21, రుద్రంపూర్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఈద్గాకు చేరుకుని ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం రుద్రంపూర్ సర్పంచ్ బానోతు కేస్లీ ఆధ్వర్యంలో ముస్లింలకు మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటిని పంపిణీ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ గౌతమ్‌పూర్ వార్డు మెంబర్ బోనగిరి నాగమణి, బోనగిరి శ్రీకాంత్ దంపతులు ప్రతి ఒక్కరికి పుచ్చకాయలను అందజేసి ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు గౌరిశెట్టి రవి, నిమ్మల రాజు, నిమ్మల సాగర్, గాదం శ్యామ్, సౌల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కోల్డ్ స్టోరేజ్ లో అగ్ని ప్రమాదం

**టీ మీడియా ,మార్చి 21, మధిర:** లో గతం లో దెందుకూరు రోడ్డు లో కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం జరగడం ఇన్సూరెన్స్ కంపెనీ వారు వచ్చి రైతులకు కోల్డ్ స్టోరి యాజమాన్యానికి బ్యాంకులకు చెల్లింపు చేయడం జరిగింది .గత సంవత్సరం వర్షాకాలంలో కోల్డ్ స్టోరేజ్ లో నీరు వచ్చాయని మిరపకాయలు తడిసిపోయాయని రైతులకు నష్టం కలగ కూడదని కోల్డ్ స్టోరేజ్ ల యాజమాన్యం ఇన్సూరెన్స్ కంపెనీ నుండి సుమారు 6 కోట్ల రూపాయలు వరకు రైతుల పేరున తీసుకున్నట్లుగా సమాచారం. జరుగుతున్న అగ్ని ప్రమాదం లో నష్టపోతున్న రైతులు ఎవరు బ్యాంకు లోన్లు ఎంత ఉన్నాయి. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం స్వంత గా ఖరీదు చేసి నిల్వ ఉన్న సరుకు ఎంత అనే విషం తెలియ వలసింది.కోల్డ్ స్టోరేజ్ కి అసలు ఇన్సూరెన్స్ ఉన్నదా రెన్యువల్ చేశారా ఎంత మొత్తానికి ఇన్సూరెన్స్ జరిగి ఉన్నది ఫైర్ సేఫ్టీ ప్రామాణికం ప్రకారం గా నిర్మాణం జరిగిందా అనే విషయాన్ని కూడా ఇన్సూరెన్స్ కంపెనీ పరిశీలిస్తుందఅసలు ప్రమాదాన్ని గల కారణాలు ఏమిటిఏది ఏమైనప్పటికీ రైతులకు నష్టం లేకుండా యాజమాన్యం పూర్తిస్థాయిలో పరిహారం అందించాల్సిన అవసరం ఉన్నది.

## ఉచిత వాగ్దానాలు ప్రజల దగాకే

లొంగిపోతున్నారని, వారి భవిష్యత్తు ఏంటో వేచి చూడాలని ఆయన వ్యాఖ్యానించారు.

**పోరాటమే ఏకైక మార్గం**

మన దేశం వనరులు ఉన్న గొప్ప దేశమని చెబుతారే తప్ప, ఆ సంపద పేదరికంలో మగ్గుతున్న రైతు కూలీలకు ఎందుకు దక్కడం లేదని ఆయన ప్రశ్నించారు. హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ప్రగతిశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని రైతు కూలీలకు పిలుపునిచ్చారు.

**అలరించిన అరుణోదయ కళారూపాలు**

అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల సందర్భంగా అరుణోదయ కళాకారులు వేసిన కళారూపాలు అలరించాయి. ఎర్రజెండా పాటలు, నృత్యాలతో, డప్పు మోతలతో సభా ప్రాంగణం మారుమోగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు హాజరయ్యారు.